పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

## 5సంవత్సరాలుగా వైసీపీప్రభుత్వం చేసిందేమీ లేదు!

### గంగవరం మండల ఎస్.సి.సెల్ అధ్యక్షులు తోటి రవి స్పష్టం

## సీఎం చంద్రబాబు నాయుడు హయాంలోనే వేగంగా రాష్ట్రాభివృద్ధి !




**పలమనేరు జూలై 24,(పెన్ పవర్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే వేగంగా రాష్ట్రాభివృద్ధి చెందుతుందని,గత వైసీపీ ప్రభుత్వం 5సంవత్సరాలుగా చేసిందేమీ లేదని గంగవరం మండల ఎస్.సి.సెల్ అధ్యక్షులు తోటి రవి స్పష్టం చేశారు.మంగళవారం ఆంద్రప్రదేశ్ రాష్ట్రఅభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం బడ్జెట్లో అమరావతి అభివృద్ధికి 15వేల కోట్లరూపాయల ను ప్రకటించిన నేపథ్యంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ... గత వైసీపీప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 5 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా రాష్ట్రఅభివృద్ధికి ఒక రూపాయి కూడా కేంద్రం నుండి తీసుకుని రాలేదన్నారు.ఆయన అధికారంలో ఉండగా ఢిల్లీకి వెళ్లి తనపై, మరియు సొంత వ్యక్తులకు సంబంధించిన కేసుల మాఫీకి ప్రయత్నాలు చేసారు తప్ప చేసిందేమీ లేదన్నారు.నిత్యం ప్రతిపక్ష నాయకులు, మరియు ప్రజలపై అన్యాయాలు, అక్రమాలు,దోపిడీలు,దాడులు చేసి రక్తపాతం సృష్టించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన,బీజేపీ కూటమిని భారీ మెజారిటీతో గెలిపించి,అత్యంత అనుభవం,నీతీ నిజాయితీకి మారుపేరుగా పేరు పొందిన నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పలమనేరు టీడీపీ ఎమ్మెల్యేగా అమరనాథరెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన రెండు నెలలు కూడా కాకముందే కేంద్రం నుంచి రాష్ట్ర అభివృద్ధికి భారీగా నిధులు రాబట్టుకోవడం రాష్ట్రప్రజలకు ఇది గర్వకారణంగా ఉందన్నారు.దీనిని బట్టిచూస్తే రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఎంత బాగుంటుందో అర్థము అవుతుందని ఆయన అన్నారు.

## వేరుశెనగ రైతుల కోసమే మేలైన యాజమాన్య పద్ధతుల పొలంబడి



**పలమనేరు జూలై 24,(పెన్ పవర్):** రైతుల కోసమే "మేలైన యాజమాన్య పద్ధతుల వేరుశెనగ పొలంబడి" కార్యక్రమమని చిత్తూరుజిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ అన్నారు.బుధవారం ఆయన పుంగనూరు ఎ. డి.ఏ.శివకుమార్ తో కలిసి గంగవరం మండలంలోని దండపల్లె పంచాయతీ కురపల్లె గ్రామంలో జరిగిన కార్యక్రమానికి పాల్గొన్నారు.వేరుశెనగ లో బార్డర్ క్రాప్ గా జొన్న లేదా సజ్జ, అంతరపంటగా కంది ఎర పంటగా ఆముదం వేయాలన్నారు.ఒక ఎకరాకు 200కేజీల జిప్సం వేసుకోవాలని, తద్వారా మంచి దిగుబడి పొందవచ్చు నన్నారు. వరినాట్లు చేపట్టే రైతులు పైరుకు గాలి,వెలుతురు బాగా అందితే దుబ్బు బాగాకట్టి మంచి దిగుబడి పొందవచ్చు నన్నారు. వేరుశెనగ వేయని రైతులకు ప్రత్యామ్నాయ పంటగా కందులు గానీ ఉలవలు వేసుకోవాలి గానీ భూమిని ఖాళీగా ఉంచుకోవద్దని అధికారులు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారిణి హేమలత,సర్పంచ్ బీరుగౌడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుని కలిసిన విక్రమాదిత్య

**కొవ్వూరు, పెన్ పవర్, జులై 24:** టీడీపీ కొవ్వూరు నియోజకవర్గ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య బుధవారం అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. సీఎం చంద్రబాబుని కలిసిన సందర్భంలో కొవ్వూరు నియోజకవర్గంలో జరిగే రాజకీయ పరిణామాలు వివరించడం జరిగిందని విక్రమాదిత్య తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గంలో పార్టీలకి, కులమతాలకు అతీతంగా అభివృద్ధి వేగంగా జరిగేలా, అదేవిధంగా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా ఎన్డీఏ నాయకులంతా కృషి చేయాలని చంద్రబాబు చెప్పారని తెలియజేశారు.



## మారేడుపల్లె గ్రామానికి చెందిన దారి సమస్యను పరిష్కరించండి



### రెవెన్యూ అధికారులకు గ్రామస్తుల వినతి

**పలమనేరు జూలై 24,(పెన్ పవర్):** గంగవరం పంచాయతీలోని మారేడుపల్లె గ్రామానికి చెందిన దారి సమస్యను పరిష్కరించాలని బుధవారం గ్రామస్తులు మండల రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్ సహన కు వివరించి వినతిపత్రాన్ని అందించారు. గ్రామంలో నుండీ గంగవరం మండలకేంద్రంతో బాటు పోలీసు స్టేషన్,కౌండిన్య నది,స్మశానవాటిక పశువైద్యశాల,తహసీల్దార్ కార్యాలయం, పాఠశాలలకు మరియు ఇతర ప్రదేశాలకు వెళ్లే ప్రధాన రహదారిని గ్రామానికి చెందిన ఓవ్యక్తి మూసివేసి ఇబ్బందులు కలిగిస్తున్నాడని,ఇదే సమస్యపై గత 2007వ సంవత్సరంలో కూడా తహసీల్దార్, పంచాయతీ సర్పంచ్ దృష్టికి తీసుకుని రాగా అప్పటి అధికారులు, పాలకులు చొరవతీసుకొని సమస్య పరిష్కారం చేసారు. కానీ ఈమధ్య అడ్డంగా రాతి స్తంభాలు నాటి రాకపోకలకు అంతరాయం కలిగించాడు.దీనిపై గ్రామస్తులు ప్రశ్నించగా అతను దుర్భాషలాడుతూ దౌర్జన్యం చేయబోయాడని గ్రామస్తులు ఆరోపించారు.కావున అధికారులు,పాలకులు చొరవతీసుకుని గ్రామానికి చెందిన దారిసమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.